# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## సాంఘిక శాస్త్రం - పేపర్ - 1

(తెలుగు మీడియం)

## పార్టు - ఎ & బి

తరగతి : 10)  (గరిష్ఠ మార్కులు : 40)  (సమయం : 2-45 గం॥

మార్కులు : 400)  పార్టు - ఎ

సూచనలు :

1. ప్రశ్నాపత్రము చదువుకోవటానికి 15 నిమిషములు, జవాబులు రాయడానికి 2-30 గంటలు కేటాయించబడినది.
2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు రాయాలి.
3. పార్ట్-ఎ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చును.
4. మ్యాప్ మరియు పార్ట్-బి (బిట్ పేపర్)ను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటరుకు ఇవ్వాలి.

## సెక్షన్ - 1


సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.  4 x 1 = 4

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమ | సేవలు |
|---|---|---|---|
| 1972-73 | 74% | 11% | 15% |
| 2009-10 | 53% | 22% | 25% |

1. పై పట్టిక ద్వారా మీరు గమనించిన ప్రధాన మార్పు ఏమిటి?
2. ఏ రంగంలో పురోభివృద్ధి సాధిస్తే అభివృద్ధి చెందినట్లుగా నీవు భావిస్తావు.

[ Turn Over...




3. గంగానది ఉపనదులలో ఉత్తరం వైపుకు ప్రవహించే నదులు ఏవి?
4. గంగానది ఉపనదులలో దక్షిణం వైపుకు ప్రవహించే నదులు ఏవి?

## సెక్షన్ - 2

సూచన : **1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**
**2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.** **5 x 2 = 10**

5. "భారతదేశంలో ఉన్న ఎన్నో నదీ వ్యవస్థలు దేశానికి వరంగా మారాయి. ఇవి లేకపోతే దేశం ఎడారిగా మారేది" ఈ సందర్భంగా నదులు మరియు జలాశయాల యొక్క ఏవైనా నాలుగు ప్రయోజనాలు వ్రాయండి.
6. భారతీయ వ్యవసాయంపై "ఋతుపవనాల" పాత్రను ప్రశంసింపుము.
7. దూన్ అనగా నేమి? ఉదాహరణ నిమ్ము?
8. అభివృద్ధిని కొలవటానికి గల వివిధ సూచికలేవి?
9. వ్యవస్థీకృత రంగం, అవ్యవస్థీకృత రంగంలను నిర్వచించండి.

## సెక్షన్ - 40

సూచన : **1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**
**2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.** **4 x 4 = 16**

**10. ఈ క్రింది పేరా చదివి ప్రశ్నకు సమాధానం రాయండి.**

"కొన్ని రాష్ట్రాలలో మౌలిక ఆరోగ్య సదుపాయాలు, విద్యాసౌకర్యాలు తగినంతగా ఉన్నందువల్ల అక్కడ శిశుమరణాలు తక్కువగా ఉన్నాయి. అదేవిధంగా కొన్ని రాష్ట్రాల్లో ప్రజాపంపిణీవ్యవస్థ బాగాపనిచేస్తుంది. అటువంటి రాష్ట్రాల్లో ఏదైనా పౌరసరఫరాల దుకాణం సరిగా పనిచేయకపోతే అక్కడి ప్రజలు దానిని సరిచేయించుకోగలుగుతున్నారు. ఇటువంటి రాష్ట్రాల్లో ప్రజల ఆరోగ్యం, పోషకాహారస్థాయి మెరుగ్గా ఉండే అవకాశాలున్నాయి.

ప్రశ్న: రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలపై వ్యాఖ్యానించండి.

[ Contd...3

(లేదా)

"హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని పిల్లలు చాలా ఉత్సాహంతో బడికి వస్తారు. ఎక్కువ మంది పిల్లలకు పాఠశాల అనుభవం ఎంతో సంతోషదాయకంగా ఉన్నది. చంబా గ్రామంలో 4వ తరగతి చదువుతున్న నేహా తన మాటల్లో టీచర్లు మమ్మల్ని ప్రేమతో చూస్తారు. పాఠాలు బాగా చెబుతారు అని పేర్కొన్నది. ఇంకా పై చదవులు చదవాలని, పోలీస్, శాస్త్రజ్ఞులు, టీచర్లు కావాలని పిల్లలు కోరుకుంటున్నారు".

పై పేరాను చదివి పిల్లలు పాఠశాలకు వెళ్ళడాన్ని మెరుగుపర్చుటకు మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై వ్యాఖ్యానించండి.

11. పట్టికను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

హిమాచల్ ప్రదేశ్‌లో ప్రగతి

| | హిమాచల్ ప్రదేశ్ | | భారతదేశం | |
|---|---|---|---|---|
| | **1993** | **2006** | **1993** | **2006** |
| (6 సం॥లు మించిన) ఆడపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్లిన వారి శాతం | 39 | 60 | 28 | 40 |
| (6 సం॥లు మించిన) మగపిల్లల్లో 5 సం॥ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్లిన వారి శాతం | 57 | 75 | 51 | 57 |

ప్రశ్నలు :

ఎ) 5 సం॥ల కన్నా పైబడిన పాఠశాల విద్యలోని బాలికల శాతాన్ని చూస్తే మీకేమి అర్థమైంది?

బి) భారతదేశం, హిమాచల్‌ప్రదేశ్ ప్రగతిని పోల్చినప్పుడు ఏది మెరుగ్గా ఉంది?

సి) పై పట్టికలో ఏ రెండు సం॥ల దత్తాంశాన్ని పోల్చారు?

డి) పై దత్తాంశ విశ్లేషణపై నీ అభిప్రాయమేమి?

(లేదా)

భారతదేశంలో పరిశ్రమల వారీగా కార్మికుల వివరాలు, 2009-2010(%)

| రంగం | నివాస స్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | కార్మికులు |
| వ్యవసాయ రంగం | 68 | 8 | 47 | 69 | 53 |
| పారిశ్రామిక రంగం | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవల రంగం | 15 | 58 | 19 | 15 | 25 |
| మొత్తం | **100** | **100** | **100** | **100** | **100** |

పై పట్టిక పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

ఎ) వ్యవసాయ రంగంలోని అత్యధిక మంది కార్మికులు ఎచట నివసిస్తున్నారు?

బి) స్త్రీలు ఎక్కువగా ఏ రంగం నుండి ఉపాధి పొందుతున్నారు?

సి) పట్టణ ప్రాంత కార్మికులు ఏ రంగాలలో ఎక్కువగా ఉపాధి పొందుతున్నారు?

డి) గ్రామీణ కార్మికులు ఎంత శాతం సేవల రంగమందు పనిచేస్తున్నారు?

12. భూగర్భ జలచట్టాలు పాతబడిపోయాయి మరియు ప్రస్తుత కాలానికి తగవు వివరించండి.

(లేదా)

భూగోళం వేడెక్కటాన్ని అడవులు అంతరించిపోవటం ఏ విధంగా ప్రభావితం చేస్తున్నది?

13. మీకివ్వబడిన భారతదేశ పటములో క్రింది వానిని గుర్తించుము.

ఎ) మాల్వా పీఠభూమి

బి) ఆరావళి పర్వతాలు

సి) థార్ ఎడారి

డి) రాజమహాల్ కొండలు

(లేదా)

ప్రక్క పటమును పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

ఎ) ఆరావళి పర్వతాలు ఏ దిక్కులో ఉన్నాయి?

బి) నర్మదా నది ఏ పర్వతాల మధ్య గలదు?

సి) ఏ కనుమలు అవిచ్ఛిన్నంగా వ్యాపించి ఉన్నాయి?

డి) అరేబియా సముద్రంలోగల దీవులేవి?



Regd. No. : ☐ **40-A** Marks : ☐

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## సాంఘిక శాస్త్రం - పేపర్ - 1

(తెలుగు మీడియం)

## పార్టు - బి

తరగతి : 10) (మార్కులు : 10)

| సామర్థ్యాలు | వి.అ | ఇ.చ.వ్యా | స.నై | స.అ.ప్ర | ప. నై | ప్ర.సు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్ననెం. | 7, 8, 9 Part-B 14 to 33 | 10 | 1, 2, 11 | 12 | 3,4,13 | 5, 6 | 33 |
| కేటాయించిన మార్కులు | 16 | 4 | 6 | 4 | 6 | 4 | 40 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

విద్యార్థి పేరు : ................................................... క్రమసంఖ్య : ..................

సూచనలు : ఎ) క్రింది ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించి, దానిని సూచించు అక్షరమును బ్రాకెట్టు నందు రాయండి.

బి) ప్రతి ప్రశ్నకు ½ మార్కు.

సి) కొట్టివేతలు, దిద్దడం పరిగణనలోనికి తీసుకోబడవు. 20 x ½ = 10

14. ఒక క్రమమైన పద్ధతిలో ఉత్పత్తి, ఉపాధికల్పన లేని రంగం. ( )

ఎ) వ్యవస్థీకృత రంగం బి) అవ్యవస్థీకృత రంగం

సి) ప్రైవేటు రంగం డి) పైవన్నీ

15. థార్ ఎడారి గుండా ప్రవహించే ఒకే ఒక నది ( )

ఎ) మహి బి) లూని సి) నర్మదా డి) ఏదీకాదు

[ Turn Over...

16. H.D.I. అనగా ........ ( )

ఎ) హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్

బి) హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ సి) హెల్త్ డెవలప్‌మెంట్ ఇండెక్స్

డి) హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండస్ట్రీ

17. మధ్యాహ్న భోజన పథకం అమలు వలన కలిగే ప్రధాన ప్రయోజనాలు ( )

1) పిల్లల బడి హాజరు శాతం పెంచడం

2) తల్లిదండ్రుల ఆర్థిక స్థితిని పెంచడం

3) అభ్యసనా సామర్థ్యాలు పెంచడం

4) పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయడం

ఎ) 1 మరియు 4 బి) 2 మరియు 4

సి) 3 మరియు 4 డి) 1 మరియు 3

18. ఆర్థిక సంవత్సరం అనగా..... ( )

ఎ) జనవరి – డిశంబరు బి) మార్చి – ఏప్రిల్

సి) ఏప్రిల్ – మార్చిడి) ఫిబ్రవరి – మార్చి

19. మన దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ( )

ఎ) బంకింగ్ హామ్ కాలువ బి) ఇందిరా గాంధీ కాలువ

సి) జవహర్‌లాల్ నెహ్రూ కాలువ డి) లాల్ బహదూర్ కాలువ

20. నీలగిరి పర్వతాలలో ఎత్తయిన శిఖరం ఏది? ( )

ఎ) దొడబెట్ట బి) అనైముడి

సి) అరోయకొండ డి) మహేంద్రగిరి

21. తూర్పుకి ప్రవహించే ద్వీపకల్ప నదులలో కృష్ణానదిది రెండవ స్థానం. ఇది ....... వద్ద పుడుతుంది. ( )

ఎ) నాసికాత్రయింబకం బి) మహాబళేశ్వరం

సి) ముల్తాయి డి) మానస సరోవరం

[Contd...3

22. హివారే బజార్ ఏ రాష్ట్రంలో కలదు. ( )

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గుజరాత్

సి) మహారాష్ట్ర డి) హిమాచల్‌ప్రదేశ్

23. భారతదేశ రాష్ట్రాలలో ప్రభుత్వ బడ్జెట్‌లో ప్రతి విద్యార్థి చదువుపై ఎక్కువ మొత్తం ఖర్చుపెడుతున్న రాష్ట్రం ( )

ఎ) పంజాబ్ బి) హిమాచల్ ప్రదేశ్

సి) గుజరాత్ డి) తమిళనాడు

24. 2013లో శీతోష్ణస్థితి మార్పులపై ప్రపంచ దేశాల మధ్య సమావేశం (IPCC) ఎక్కడ జరిగింది? ( )

ఎ) మాస్కో బి) వార్సా సి) పారిస్ డి) లండన్

25. ఇవి పగడపు దీవులు ( )

ఎ) మాల్దీవులు బి) మినికాయ్

సి) లక్షదీవులు డి) అండమాన్, నికోబార్ దీవులు

26. లక్షదీవుల మొత్తం భౌగోళిక విస్తీర్ణం ( )

ఎ) 324 చ.కి.మీ. బి) 32 చ.కి.మీ.

సి) 32 లక్షల చ.కి.మీ. డి) 3 చ.కి.మీ.

27. శివాలిక్ శ్రేణులను ప్రాంతీయంగా ఇలా పిలుస్తారు. ( )

ఎ) జమ్మూ కొండలు బి) మిష్మి కొండలు

సి) కచార్ డి) పైవన్నీ

28. మానవాభివృద్ధి సూచికలను గణించుటలో క్రింది వాటిలో ఏవి ప్రామాణికం ( )

ఎ) తలసరి ఆదాయం బి) ఆయు:ప్రమాణం

సి) సగటున బడిలో గడిపిన సం.లు డి) పైవన్నీ

[ Turn Over...

29. G.D.P. ని విస్తరించుము. ( )

ఎ) గ్రాస్ డొమస్టిక్ ప్రోడక్ట్ బి) గ్రాండ్ డొమస్టిక్ ప్రోడక్ట్

సి) గ్రాస్ డొమస్టిక్ ప్రొడ్యూస్ డి) గ్రాండ్ డొమైన్ ప్రొడ్యూస్

30. శీతోష్ణస్థితి ఇన్ని సంవత్సరాలను ఆధారం చేసుకొని గణిస్తారు. ( )

ఎ) 30 బి) 26 సి) 25 డి) 28

31. బ్రహ్మపుత్రా నదిని టిబెట్‌లో ఈ విధంగా పిలుస్తారు ( )

ఎ) సియాంగ్ బి) దిహాంగ్

సి) లోహిత్ డి) సాంగ్ పో

32. ఐలా పెనుతుఫాన్ సంభవించిన సంవత్సరం ( )

ఎ) 2010 బి) 2009 సి) 2011 డి) 2014

33. అక్షరాస్యతను గుర్తించడానికి తీసుకోవలసిన కనీస వయస్సు ( )

ఎ) 7 సం॥లు బి) 6 సం॥లు

సి) 14 సం॥లు డి) 9 సం॥లు